క్లుప్తంగా

ఈ- పంట ఆవశ్యకతపై విస్తృత ప్రచారం



మండల, సచివాలయాల సిబ్బందితో సమీక్ష చేస్తున్న ఏడీఏ శ్రీదేవి

రావికమతం: ఈ - పంట ఆవశ్యకతను రైతులకు విరివిగా తెలియజేయాలని వ్యవసాయ సిబ్బందికి వ్యవసాయ శాఖ డివిజనల్ ఏడీఏ శ్రీదేవి అన్నారు. స్థానిక ఆర్బీకే కార్యాలయంలో మండల, సచివాలయ వ్యవసాయ సిబ్బందితో బుధవారం ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రైతుకు ఖరీఫ్ ఈ - పంట ప్రాముఖ్యత తెలియజేయాలన్నారు. ఈ- పంటకు సంబంధించి ఈకేవైసీ ఈ నెల 22వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. పీఎం కిసాన్ స్కీంలో అర్హులైన లబ్ధిదారులు ఈ నెల 15వ తేదీలోపు ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో రావికమతం, రోలుగుంట మండల వ్యవసాయాధికారి విజయలక్ష్మి పాల్గొన్నారు.

రైతు భరోసాకు దరఖాస్తుల స్వీకరణ

మాడుగుల రూరల్: రైతు భరోసా నగదు లబ్ధి పొందడానికి అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఏవో ఎం. వాసుదేవరావు తెలిపారు. గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలల్లో విధిగా రిజిస్ట్రేషను చేసుకోవాలని, పట్టాదారు పాసు పుస్తకం, 1బి, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జెరాక్స్‌లతోపాటు ఒక పాస్ ఫొటోను తీసుకోని, రైతు భరోసా కేంద్రాల్లో వీఏఏ, వీహెచ్ఏలను సంప్రందించాలని విజ్ఞప్తి చేశారు.

ఒమ్మలిలో నా భూమి- నా దేశం



ఒమ్మలిలో మట్టి సేకరిస్తున్న బీజేపీ నాయకులు

మాడుగుల రూరల్: ఒమ్మలిలో నా భూమి - నా దేశం కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ మండలాధ్యక్షుడు ఉండూరు రాజు ఆధ్వర్యంలో బుధవారం ఇక్కడ గడప గడపకు వెళ్లి మట్టి సేకరించారు. అమరవీరులు స్మృతివనం నిమిత్తం మట్టి సేకరిస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం ఆర్మీ విశ్రాంత ఉద్యోగి జొన్నపల్లి శివగణేష్‌ను సన్మానించారు. పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మేడపురెడ్డి శ్రీనివాసరావు, పార్టీ చీడికాడ మండల అధ్యక్షుడు పరవాడ మురళీ, మండల నాయకుడు మండల సతీష్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా సాయం అందజేత



బీమా నగదు అందజేస్తున్న సర్పంచ్ రాంబాయిరాంబాబు

మాడుగుల: కింతలి వల్లాపురంలో ఇటీవల మృతి చెందిన ఉగ్గిన చిన రమణ కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద సర్పంచ్ తాళ్లపురెడ్డి రాంబాయిరాంబాబు బుధవారం రూ.10 వేలు అందజేశారు. మిగిలిన రూ.90 వేలు నామినీ బ్యాంకు ఖాతాకు జమ కానున్నాయని తెలిపారు. ఎంపీటీసీ బగుడు వరహాలమ్మ, ఉప సర్పంచ్ మట్ట గోవింద్, వెల్ఫేర్ కార్యదర్శి వెంకటరావు పాల్గొన్నారు.

తూర్పుకాపు సంఘంలో అచ్యుతరావు, శివాజీ

మాడుగుల రూరల్: రాష్ట్ర తూర్పు కాపు సంఘం ప్రధాన కార్యదర్శిగా దాసరి అచ్యుతరావు, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా గట్రెడ్డి శివాజీ నియమితులయ్యారు. ఈ మేరకు నియామకపు పత్రాలను జాతీయ, రాష్ట్ర అధ్యక్షులు చంద్రమోహన్, ఆకుల అప్పల సూరినాయుడు నుంచి మంగళవారం విశాఖ నగరంలోని సమావేశంలో అందుకున్నారు. వీరనారాయణం గ్రామానికి చెందిన అచ్యుతరావు, సాగరం పంచాయతీ శివారు వాడపాడు గ్రామానికి చెందిన శివాజీ మాట్లాడుతూ తూర్పు కాపు సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు శ్రీనుబాబు, గంటి మోహన్ కుమార్ పాల్గొన్నారు.

నేటి నుంచి క్రీడా సంరంభం

- మండల స్థాయి స్కూల్ గేమ్స్‌కు సర్వం సిద్ధం
- సత్తా చాటేందుకు విద్యార్థులు తహతహ

పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్కూల్ గేమ్స్‌కు రంగం సిద్ధమైంది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం నుంచి ప్రారంభం కానున్న క్రీడా పోరులో తమ సత్తా చాటేందుకు పలువురు విద్యార్థులు ఉవిళ్లూరుతున్నారు. ఇక్కడ రాణించి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికే లక్ష్యంగా బరిలో దిగుతున్నారు.



రావికమతం: మండల స్థాయిలో విద్యార్థులకు స్కూల్ గేమ్స్ ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించనున్నట్టు మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పైల లక్ష్మణరావు బుధవారం తెలిపారు. అండర్-14, 17 విభాగాల్లో 14న బాలురుకు, 15న బాలికలకు పోటీలు నిర్వహిస్తామన్నారు. ఏ కారణంతోనైనా ఆటలకు ఆటంకం ఏర్పడినట్లయితే ఈ నెల 16వ తేదీన రిజర్వ్ డేగా నిర్వహిస్తున్నామన్నారు. అండర్ -14 బాల,బాలికలకు త్రోబాల్, బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు టి.అర్జాపురం హైస్కూల్‌లో నిర్వహిస్తామని, మిగిలిన గేమ్స్ కబడ్డీ, ఖోఖో, టెన్నీకాయిట్, వాలీబాల్, షటిల్‌బ్యాడ్మింటన్, యోగా, అథ్లెటిక్స్ రావికమతం హైస్కూల్‌లో నిర్వహిస్తామన్నారు. టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ ట్రయల్స్ పద్ధతిలో పోటీలను నిర్వహిస్తామని, ఇందులో ప్రతిభ చూపి ఎంపికైన వారు నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. క్రీడాకారులు ఆధార్ కార్డు తీసుకు రావాలన్నారు. వారందరికీ మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తామన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు ప్రదానం చేస్తామన్నారు.

15, 16 తేదీల్లో దేవరాపల్లిలో..

దేవరాపల్లి: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 15, 16 తేదీల్లో మండల స్థాయి అంతర క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు హెచ్ఎం, ఇన్‌చార్జి ఎంఈవో-1 బి. పడాల్‌దాస్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు, స్కూల్ గేమ్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) మండల కోఆర్డినేటర్ బి. బాబూరావుతో కలిసి ఆయన బుధవారం వివరాలను వెల్లడించారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14, 17 విభాగాల్లో బాల,బాలికలకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తామన్నారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, త్రోబాల్, బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు అర్హత ధ్రువపత్రాలతో పాల్గొనాలని సూచించారు.

కె.కోటపాడులో...

కె.కోటపాడు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక హైస్కూల్‌లో ఈ నెల 15, 16 తేదీల్లో క్రీడా పోటీలను విద్యార్థులకు నిర్వహించనున్నట్లు హెచ్ఎం పద్మావతి తెలిపారు. అండర్ -14, 17 విభాగాల్లో 15న బాలురకు, 16న బాలికలకు బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖో-ఖో, టెన్నీకాయిట్, త్రోబాల్, వాలీబాల్, యోగా, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామన్నారు.

కేజీబీవీకి కుర్చీల వితరణ

దేవరాపల్లి: విద్యార్థి దశ నుంచే ప్రతీ విద్యార్థి భారత రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి.రమణ తెలిపారు. బుధవారం బేతపూడి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు భారత రాజ్యాంగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. రోజూ విధిగా రాజ్యాంగ పీఠికను చదవాలని ఆయన సూచించారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి, విద్యకు పెద్దపీట వేసిందన్నారు. ఎంఈవో-1 బి. పడాల్‌దాస్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. అనంతరం ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక మండల



కేజీబీవీ సిబ్బందికి కుర్చీలను అందజేస్తున్న ఎంఈవో-1 పడాల్‌దాస్, రమణ

కార్యదర్శి రంధి వెంకటరావు తన సొంత సొమ్ముతో సమకూర్చిన ఐదు ప్లాస్టిక్ కుర్చీలను ఎంఈవో-1, రమణ కేజీబీవీ సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో ప్రజా స్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక మండలాధ్యక్షుడు కొరుప్రోలు శ్రీను పాల్గొన్నారు.

నేడు కె.జె.పురంలో గౌరీపూజలు

మాడుగుల రూరల్: శ్రావణమాసం ఆఖరి రోజున కె.జె.పురం రామాలయం వద్ద గురువారం సాయంత్రం లలితాపారాయణం, గౌరీ పూజలు నిర్వహించనున్నట్లు స్థానిక వెంకట జగన్నాథ కోలాటం, శ్రీలక్ష్మీ గణపతి కోలాటం గ్రూపు సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 17న శ్రావణ మాసం ప్రారంభం నుంచి లలితాపారాయణం నిరంతరాయంగా చేస్తున్నామన్నారు. చివరి రోజు గౌరీపూజకు మహిళలు పూజ సామగ్రితో పాల్గొనాలని కోరారు.

మరుపాక మోడల్ స్కూల్ ఉపాధ్యాయునికి డాక్టరేట్



గవర్నర్ అబ్దుల్ నజీర్ నుంచి డాక్టరేట్ అందుకుంటున్న లోవరాజు

రావికమతం: మరుపాక మోడల్ స్కూల్‌లో పీహెచ్‌డీ డాక్టరేట్ పొందిన తెలుగు ఉపాధ్యాయుడు వానపల్లి లోవరాజును ప్రిన్సిపాల్ సత్య సునీల్, సహచర ఉపాధ్యాయులు బుధవారం అభినందించారు. 2014-2019 మధ్య ఆంధ్ర యూనివర్సిటీలో 'ప్రసన్నభారతి పత్రిక-సాహిత్యసేవ' అనే అంశంపై పరిశోధన చేసి పీహెచ్‌డీ డాక్టరేట్ పొందారు. ఆ పరిశోధనలో 2019 సంవత్సరానికి గానూ 'త్రిపురనేని గోపిచంద్ బంగారు పతకం' లభించింది. ఈ నెల 9న ఏయూ స్నాతకోత్సవ సభలో గవర్నర్ అబ్దుల్ నజీర్, విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, వైస్ చాన్సలర్ ప్రసాదరెడ్డిల నుంచి డాక్టరేట్‌తోపాటు అవార్డు స్వీకరించారు.

19 జగనన్న పాలవెల్లువ కేంద్రాలు ఏర్పాటు



అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో హనుమంతరావు

నాతవరం: మండలంలో 19 జగనన్న పాల వెల్లువ కేంద్రాలు ఏర్పాటు చేశామని ఎంపీడీవో హనుమంతరావు తెలిపారు. బుధవారం డి.యర్రవరం సచివాలయంలో జగనన్న పాల వెల్లువ కమిటీ ఏర్పాటుపై ఆయన చర్చించారు. అనంతరం మాట్లాడుతూ పాడి రైతులను ఆర్థికంగా ఆదుకోవడం కోసం జగనన్న పాలవెల్లువ పథకం ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. మండల వ్యాప్తంగా కేంద్రాలు ఏర్పాటు చేసి వసతి సముదాయం కల్పిస్తామన్నారు. పాడి రైతులకు కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ఇన్‌చార్జి పశువైద్యాధికారి శరణ్య, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ జె.చినబాబు, వెలుగు క్లస్టరు అధికారి ఎం, లక్ష్మి పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సత్కారం

మాడుగుల: స్థానిక ఆర్సీఎం పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయిని గెడ్డం మేరీ సుజాత బుధవారం పాఠశాల యాజమాన్యం, తోటి ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు దుశ్శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు అందుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. సుపీరియర్ సిస్టర్ సెలీనా, కరస్పాండెంట్ సిస్టర్ అడాల్ఫిన్, హెచ్ఎం సుజాత, ఎంపీపీ వేమవరపు రామధర్మజ, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు, మాజీ



ఉపాధ్యాయిని సుజాతను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, తదితరులు

సర్పంచ్ దంగేటి సూర్యారావు, పట్టణాధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు ఎంఈవో దేముడమ్మ, సహ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పట్టణంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు

- వార్డు పర్యటనలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం: పట్టణంలోని ప్రధాన సమస్యలన్నీ పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ చెప్పారు. పట్టణంలోని పలు వార్డుల్లో బుధవారం ఆయన పర్యటించారు. 5వ వార్డు పరిధి పెద బజార్‌లో కాలువలు, రోడ్లు ఇతర సమస్యలను స్థానిక ఆర్యవైశ్యులు, వ్యాపారులు విప్ దృష్టికి తీసుకొచ్చారు. ఆ సమస్యలు పరిష్కారానికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా పట్టణంలో మెయిన్ డ్రెయిన్, పలు వార్డుల్లో ఇంటింటి కుళాయిలు ఏర్పాటు పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు తమ వ్యక్తిగత సమస్యలు, ప్రభుత్వ పథకాల మంజూరు విషయమై విన్నవించారు. వీటిపై ధర్మశ్రీ సానుకూలంగా స్పందించారు. సమావేశంలో ఉప



ఆర్యవైశ్యులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

సర్పంచ్ పుల్లేటి వెంకట్రావు, వార్డు మెంబరు పసుమర్తి సంతోష్, ఆర్యవైశ్యుల సంఘం ప్రతినిధులు ఉప్పల సతీష్, రామకృష్ణ, పసుమర్తి మల్లిక్, గుప్తా, ఉప్పల నాగేశ్వరరావు, పంచాయతీ పట్టణాధ్యక్షుడు దేవరపల్లి సత్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల రమేష్, ప్రధాన కార్యదర్శి పందిరి శ్రీనువాసరావు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న వైద్యాధికారి

గొలుగొండ: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి వివరించాలని వైద్యాధికారి శ్యామ్‌కుమార్ తెలిపారు. స్థానిక పీహెచ్‌సీలో బుధవారం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15 నుంచి ఈ కార్యక్రమం గ్రామాల్లో నిర్వహిస్తామన్నారు. ముందుగా ప్రజలకు ఈ పథకం ప్రయోజనంపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో ప్రసాద్ పాల్గొన్నారు.

అయ్యన్న తనయుడు విజయ్ హద్దుమీరితే సహించం

- తప్పు చేయకపోతే న్యాయస్థానంలో నిరూపించుకోవాలి
- ఎంపీపీ, జెడ్పీటీసీ, వైఎస్సార్‌సీపీ శ్రేణులు



మాట్లాడుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులు

నాతవరం: చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, మాజీ సీఎం చంద్రబాబునాయుడు తప్పు చేయకపోతే న్యాయ స్థానంలో నిరూపించుకోవాలని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు అధ్యక్షతన బుధవారం సాయంత్రం నాతవరంలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, జెడ్పీటీసీ సభ్యులు కాపారపు అప్పలనర్స, వైస్ ఎంపీపీ పైల సునీల్, తదితరులు విలేకరులు సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంటు స్కాం పక్కదోవ పట్టించేందుకు టీడీపీ క్యాడర్ అనేక జిమ్మిక్కులు చేస్తుందన్నారు. అందులో భాగంగానే మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు కుమారుడు విజయ్ నాతవరంలో నిరసన పేరుతో తమ ఎమ్మెల్యేపైనా వైఎస్సార్‌సీపీపైనా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విజయ్ పద్ధతి మార్చుకోకపోతే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. రాష్ట్రంలో టీడీపీ ఉనికి కోల్పోవడంతో మైండ్ పని చేయక పిచ్చిగా వాగుతున్నాడని విమర్శించారు. ఇక నుంచైనా నోరుమూసుకోని ఇంట్లో కూర్చుంటే గౌరవం దక్కుతుందన్నారు. గత ఎన్నికల కంటే అధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా ఉమాశంకర్ గణేష్‌ను సీఎంగా వైఎస్ జగన్‌ను గెలిపించేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బవరపు వెంకునాయుడు, గన్నవరం పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొర్లె వరహాలబాబు, ఎంపీటీసీ ఐనపసప్పల పుష్ప, నాతవరం ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, ఏఎంసీ డైరెక్టరు అడిగర్ల నాయుడు, జగ్గంపేట సర్పంచ్ జీవిరెడ్డి సోమన్నదొర, మాజీ ఎంపీటీసీ వేముల సూరిబాబు, పార్టీ సీనియర్ నాయకుడు మంకు సాంబమూర్తి పాల్గొన్నారు.

బలమైన ఆధారాలతోనే చంద్రబాబు అరెస్ట్

- ఈ ఘటన అధికార పార్టీపై ఆపాదించడం అవివేకం
- బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

రోలుగుంట: బలమైన ఆధారాలతోనే మాజీ సీఎం చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్‌మెంటు స్కాంలో అరెస్టయ్యారని, ఇది కేవలం అతని స్వయం కృతాపరాధమే కాని అధికారి పార్టీపై ఆపాదించడం సరికాదని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. ఆ పార్టీ మండలాధ్యక్షుడు మద్దు అప్పలనాయుడు, ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన రోలుగుంటలో మండల స్థాయి బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ధర్మశ్రీ మాట్లాడుతూ ప్రథమంగా వలంటీర్లు, గృహ సారథులతో కలసి ఓటర్లు, వారి వివరాలపై ఓటరు జాబితాపై చర్చించాలన్నారు. ఓటర్లు గురించి అధ్యయనం చేసి పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. సచివాలయ స్థాయి వలంటీర్ల సేవలు సూచనలు తీసుకోవాలన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి వారి మనస్సులో చోటు సంపాదించుకున్నారన్నారు. అతని సుభిక్ష పాలన వల్లే రాబోవు ఎన్నికల్లోనూ విజయం సాధించి తిరిగి ముఖ్యమంత్రి అవుతారని స్పష్టం చేశారు. అందుకు బూత్ లెవల్ ఏజెంట్లు విధులు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

వడ్డాది నుంచి తుని రహదారికి రూ. 200.20 కోట్ల మంజూరు

ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ కృషితో వడ్డాది నుంచి తుని ఆర్అండ్‌బీ రోడ్డుకు రూ.200.20 కోట్లు మంజూరయ్యాయని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చొక్కాకుల వెంకటరావు తెలిపారు. దీనికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పనులు చేయడంలో కాంట్రాక్టర్ జాప్యం చేస్తున్నారన్నారు. మన ప్రభుత్వ హయంలోనే ఈ పనులు జరిగి తీరుతాయన్నారు. కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ టి.వి.రమణ, పోతల లక్ష్మీశ్రీనివాస్, గొర్లె చెలంనాయుడు, మండల వలంటీర్ల కన్వీనర్ గొర్లె రామన్, దోసపత్ని రాజు, కుంచంగి హరిబాబు, బగుడు వెంకటరమణ పాల్గొన్నారు.

రెండో విడతలో కొత్త పింఛన్ల పంపిణీ



పింఛన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్



లబ్ధిదారులకు కొత్త పింఛన్లు అందిస్తున్న సర్పంచ్, ఉప సర్పంచ్

నర్సీపట్నం: అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసిందని సర్పంచ్ శానాపతి వెంకటరత్నం తెలిపారు. బుధవారం గురందరపాలెంలో కొత్తగా మంజూరైన 23 మందికి సర్పంచ్ పింఛన్లు పంపిణీ చేశారు. అర్హత ఉండి ఇంకా ఎవరికైనా రాకపోతే తన దృష్టికి తీసుకొచ్చినట్లయితే మంజూరుకు చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిన్నసత్తిబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కింతాడలో 22 మందికి కొత్త పింఛన్ల పంపిణీ

కె.కోటపాడు: అర్హతే ప్రామాణికంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అన్ని సంక్షేమ పథకాలు వర్తిస్తున్నాయని సర్పంచ్ బండారు ఈశ్వరమ్మ తెలిపారు. కింతాడ గ్రామ సచివాలయంలో 22 మందికి కొత్తగా పింఛన్లను బుధవారం ఆమె పంపిణీ చేశారు. ప్రజలంతా సీఎం జగన్‌కు ఎల్లప్పుడూ అండగా ఉండాలని ఆమె కోరారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సహకారంతో పింఛన్లు మంజూరైనట్లు ఉప సర్పంచ్ బండారు ముత్యాలనాయుడు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి అనురాధ, ఆర్బీకే చైర్మన్ బండారు అక్కన్నపాత్రుడు, బండారు నారాయణపాత్రుడు పాల్గొన్నారు.

బెన్నవోలులో ..

చోడవరం రూరల్: బెన్నవోలులో ముగ్గురు లబ్ధిదారులకు సర్పంచ్ మూడెడ్ల శంకరరావు బుధవారం పింఛన్లను పంపిణీ చేశారు. ఈ నెలారంభంలో కొత్త పింఛన్ల పంపిణీ సమయంలో పెండింగ్‌వి సైతం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేస్తారని దరఖాస్తు దారులకు చెప్పారు. ప్రభుత్వం అదే రీతిలో గ్రామానికి చెందిన ఇద్దరికి వృద్ధాప్య, ఒకరికి వితంతు పింఛన్లు మంజూరు చేసింది. సీఎంకు, విప్ కరణం ధర్మశ్రీలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వలంటీర్ శ్రీను, వైఎస్సార్‌సీపీ నాయకులు మొల్లి గోవింద్, జంపా నాగేశ్వరరావు, కె.రామాంజనేయ, చింతల గణేష్ పాల్గొన్నారు.



రోలుగుంట: లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్న సర్పంచ్ యర్రంశెట్టి కాంతమ్మ

కొవ్వూరులో 9 మందికి కొత్త పింఛన్లు

రోలుగుంట: పేదల పెన్నిధి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని సర్పంచ్ యర్రంశెట్టి కాంతమ్మ అన్నారు. కొవ్వూరు పంచాయతీకి రెండో విడతగా వితంతు-1, దివ్యాంగ-5, వృద్ధాప్య -2, చర్మకారుడు-1 చొప్పున పింఛన్లు మంజూరయ్యాయి. వీటిని సర్పంచ్ లబ్ధిదారులకు బుధవారం పంపిణీ చేశారు. సీఎంకు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీకి కృతజ్ఞతలు తెలిపారు. డిజిటల్ అసిస్టెంట్ బి.కిరణ్, మహిళా సంరక్షణ కార్యదర్శి వరలక్ష్మి పాల్గొన్నారు.

పథకాలకు అర్హతే ప్రామాణికం

మాకవరపాలెం: అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని జెడ్పీటీసీ సభ్యురాలు పెట్ల సత్యవేణి అన్నారు. మండలానికి కొత్తగా 430 పింఛన్లు మంజూరయ్యాయి. వీటిలో మొదటి విడతగా ఇప్పటికే 240 మంది లబ్ధిదారులకు నగదు పంపిణీ చేశారు. రెండో విడతగా 190 పింఛన్లకు సంబంధించి బుధవారం లబ్ధిదారులకు నగదును రాచపల్లిలో జెడ్పీటీసీ అందజేశారు. మాకవరపాలెంలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, ఎంపీటీసీ సర్వేశ్వరరావు, తామరంలో సర్పంచ్ గొంతిన చెల్లారత్నం, తూర్పుకాపు సంఘ మండలాధ్యక్షుడు హరిబాబు లబ్ధిదారులకు నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరి ప్రమేయం లేకుండా అర్హత ఉండి దరఖాస్తులు చేసుకున్న వారికి ప్రభుత్వం పథకాలను మంజూరు చేస్తోందన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



రాచపల్లిలో లబ్ధిదారులకు నగదు అందజేస్తున్న జెడ్పీటీసీ సత్యవేణి

విద్యార్థినులకు నేత్ర పరీక్షలు

చోడవరం రూరల్: డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు పథకంలో భాగంగా స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. బాలలలో కంటిచూపు సమస్యలను గుర్తించి ఆరంభంలోనే దానిని అధిగమించడానికి వీలుగా కంటి పరీక్షలు చేస్తున్నామని ఎంఈవో ఎస్. జయలక్ష్మి తెలిపారు. పిల్లలు మంచి పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం తీసుకుంటే శారీరకంగా దృఢంగా ఉంటారన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఆప్తాలమిస్ట్ పి.పరమేష్ విద్యార్థినులను పరీక్షించారు. వీరిలో 23 మంది చూపు సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. వీరికి కళ్లద్దాలను వీలైనంత త్వరగా అందచేస్తామని తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు రామిరెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కుమారి, సహిత ఉపాధ్యాయుడు దేముడునాయుడు, సీఆర్పీ కె.వి.ఎం.నాయుడు పాల్గొన్నారు.



విద్యార్థినులకు కంటి పరీక్షలు చేస్తున్న ఆప్తాలమిస్ట్

రెండు గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టరు

మాడుగుల రూరల్: ఫ్యామిలీ డాక్టరులో భాగంగా కింతలి వల్లాపురంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో కింతలి పీహెచ్‌సీ వైద్యాధికారి-2 కె. నాగదివ్య 80 మందిని పరీక్షించారు. పొంగలిపాకలో ప్రధాన వైద్యాధికారి కె.ఎం.నాయుడు 60 మందిని పరీక్షించారు. పాఠశాల విద్యార్థులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులను పరీక్షించారు.